# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **కథామహల్ - (1999)** | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 3. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 4. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 6. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 7. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 13. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 16. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 18. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 20. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 26. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **అర్ధానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 32. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 33. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 34. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **బంధం** | ఆర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కుము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 50. | సైన్సు నడచిన బాట (విజ్ఞాన వ్యాసావళి) | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి : 8
సంచిక : 1
ఏప్రిల్ : 2008

# రచన ఇంటింటిపత్రిక

185

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : సీతాకళ్యాణం చిత్రకారుడు : కరుణాకర్

చిరునామా:1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

నాలుగు దినాలు - కవన శర్మ 30
కథాప్రహేళిక కథ :: స్పందన - డా॥ ఎమ్. సుగుణారావు 35
మసక వెన్నెల - ఎలక్ట్రాన్ 40
కథాపీఠం కథ :: ప్రత్యర్థి - భార్గవీరావు 46
ప్రాజ్ఞి - పొన్నాడ కుమార్ 68
ఒర్ధి - అంబల్ల జనార్దన్ 81
సారీ-రా-సారిక - వియోగి 87
సమస్య - మానేపల్లి 93

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## ప్రత్యేక రచన

నవ్యకళా వైతాళికుడు నందలాల్ బోస్ - కస్తూరి భాస్కరరావు 51

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ సూచనలు 7
పజిలింగ్ పజిల్ నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 13
సాహితీ వైద్యం - వసుంధర 21

## సీరియల్ రచనలు

గ్లేషియర్ - డా॥ మంథా భానుమతి 14
రాణీగారి కథలు - సలీం 62
మెలికల మరులు - ఎలక్ట్రాన్ 75
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96

వచ్చే సంచికలో .....

అనగనగా ఒక మంచికథ

1979లో చక్రపాణి అవార్డు పొందిన కథ

"ది మెర్సీ కిల్లింగ్" :: తెనాలి సుశీలాదేవి

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

*సంపాదకుడు*

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

## కొత్త చిరునామా :

'రచన' కార్యాలయం మా నూతన గృహానికి మార్చబడింది




**కొత్త చిరునామా :**

**1-9-286/2/P**

**(రాంనగర్ గుండు దగ్గర)**

**విద్యానగర్**

**హైదరాబాద్ - 500 044**

**ఫోన్ నంబర్లలో**

**ఎలాంటి మార్పు లేదు!**

185

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



ప్రతినెలా వైవిధ్యం గల కథలూ, ప్రయోజనాత్మకమైన శీర్షికలో పత్రిక – చదవడం ఓ మంచి అనుభవంగా ఉంటుంది. అనువాద కథలు కూడా మంచి స్థాయిలో బావున్నాయి. 'రాణీగారి కథలు' ఎంతో సున్నితంగా హృదయాన్ని తాకుతున్నాయి. మీకు ఎన్నో అభినందనలు.

*– సుధారమ (డొంబివిలి)*

జనవరి సంచికలోని కథలలో నేను మెచ్చిన కథ వారణాసి నాగలక్ష్మిగారి 'వర్షిణి'. ఎందుకంటే ఇప్పటి పరుగుల యుగంలో వర్షిణి తండ్రిలాంటి ఆదర్శవంతమైన డాక్టర్లు, అటువంటి భావాలు/ఆశయాలు గల ఐ.టి.ఇంజనీర్లు చాలా మంది ఇతరుల కోసం తమ కుటుంబ సభ్యులతో పండుగలకి / పుట్టిన రోజులకి కూడా వారితో సంతోషాలకు / సరదాలకు దూరమవుతున్నారు. ఇదే విషయాన్ని రచయిత్రి చాలా విపులంగా వివరించారు.

వర్షిణి గుడిలో అన్న మాటలు "జేజీ – నువ్వు అన్ని చోట్లా వుంటావు కదా... సండే రోజు మాత్రం పేషంటులందర్నీ నువ్వు జాగర్తగా చూసుకొంటావా? అపుడు మా నాన్న మా ఫామిలీని చూసుకుంటారూ... ప్లీజ్..." అన్న మాటలు తను తండ్రిని ఎంతగా మిస్సవుతుందో చెప్పాయి.

అదేవిధంగా వర్షిణి తల్లి భర్తతో "మీకు ఎపుడో తీరుబడి చిక్కితే, అపుడు పాపాయి బాల్యం తిరిగి వస్తుందా?" అన్న మాటలు కథకు చాలా ప్రాముఖ్యాన్ని ఇచ్చాయి. ఆ తరువాత ప్రతి ఆదివారం వర్షిణి తండ్రి ముందుగానే ఇంటికి రావడంతో ఆమెలో కలిగిన ఆనందం చెప్పలేనిది. ఇంత చక్కటి కథ వ్రాసిన రచయిత్రిగారు వారణాసి నాగలక్ష్మి గారికి, ప్రచురించిన మీకు ధన్యవాదములు.

చివరిగా ఒక మాట అలనాటి పాత కథలను (ఉదా: కారణం – రచయిత. మల్లాది రామకృష్ణశాస్త్రిగారు) యధాతథంగా ప్రచురిస్తున్నారు (స్కేనింగు చేసి) అవి చదవడానికి కష్టంగా వుంటున్నాయి. మేము చేస్తున్న విన్నపమేమంటే అటువంటి కథలను తిరిగి కంపోజింగ్ చేసి ముద్రిస్తే (కొద్దిగా శ్రమ తీసుకోవాలి) వేలాది పాఠకులు చదవడానికి అనుకూలంగా వుంటుంది. మా విన్నపాన్ని మరొకసారి పరిశీలించి తగిన చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాము.

*కె.వి. ప్రసాద్ (టి.బి.డ్యాం)*

శీల భావస్ఫోరకమైన ముఖ చిత్రాల నందించడంలో నూతనంగా నవనవోన్మేషంగా రూపుదిద్దుకుని రసజ్ఞుల హృదయాలను అలరిస్తున్న మంచి మిత్రుడు 'రచన'.

అక్కడక్కడా పడిన కార్టూన్లు నవ్వుకు దూరంగా మనుషులను జరుపుతున్నాయి. గమనించగలరు. తపాలా వ్యవస్థను గూర్చిన సంపాదకీయం ప్రశంసించదగినదిగావుంది.

చాలా పత్రికలు చందాదారులకు చేరే లోపే చౌర్యానికి గురవుతున్న సంఘటనలు మెండు. సంవత్సరంలో 8 సంచికలైనా తీసికోగలిగితే ఘనులనే చెప్పుకోవాలి. సమాంతరంగా – వేల కోట్ల రూపాయలతో పోటీగా కొరియర్ సంస్థలు సేవలందిస్తుంటే భద్రతాభావం మిక్కుటంగా వుండడం వల్లనేమో ఉద్యోగులసేవాతత్పరత పలచబడడం విచారించదగినవిషయం.

కథలన్నీ బావున్నాయి. శ్రీపాదవారి కథ ఆణిముత్యం కాదనగలమా.

రావెల పురుషోత్తమరావు
*(గుంటూరు)*

'ప్రక్షాళన' రచన : పి.ఎస్. నారాయణ – కొత్తకోణంలో జీవిత సత్యాలను ఆవిష్కరించిన కథలను 'రచన'లో మనకు అందిస్తున్న సంపాదకులకు అభినందనలు. నరకప్రాయమైన శ్రీనివాసరావుతో సంసారాన్ని కాలదన్నివెళ్ళిపోతుంది లలిత. భర్త మరణవార్త వినగానే లలిత స్పందన మనకు ఆమె మీద గౌరవాన్ని యినుమడింపచేస్తుంది. ఎటువంటి వాడైన భర్త భార్యకు దైవసమానుడనే నమ్మకాన్ని తృణీకరించిన లలితపై పాఠకులకు వ్యతిరేకత కలగదు. వ్యసనపరుడైన శ్రీనివాసరావు, అతని మిత్రబృందం మీద తనకున్న ఏహ్యభావాన్ని మాటల తూటాలతో బహిర్గతం చేస్తుంది. భర్త దహన సంస్కారాలకు సహాయం నిరాకరిస్తుంది. చిటికలో సజ్జనుడైన ఆనందమూర్తి జీవితాన్ని ఛిద్రం చేసిన వ్యసనపరులైన భర్త, అతని మిత్రులను అసహ్యించుకుంటూనే ఆనందమూర్తి భార్యకు చేయూతనిచ్చే దిశగా మానసిక, ఆర్థిక సహాయం చేసిన లలిత పాత్ర సజీవమై మన కన్నులెదుట సాక్షాత్కరిస్తుంది. సప్తవ్యసనాలే నేడు అనేక నేరాలకు ప్రేరణ. వాటి బారిన పడకుండా సమాజాన్ని నడిపించగలిగిన వ్యక్తులే 'ప్రక్షాళకులు'. అది ఎవరు? ఎలా చేస్తారనేది ఎదురు చూడాల్సిందే. మంచి కథను అందించిన రచయితను అభినందించవలసిందే. కథ పేరులోనే పెన్నిధి వుంది.

*– ఆర్. ఇంద్రావతి (విజయవాడ)*


**మీ ఊళ్ళో**
రచన ఇంటింటపత్రిక
**దొరకడం లేదా?**
**తరణోపాయం?**
**చందాదారులుగా చేరడమే!**

# పజిలింగ్ పజిల్



## సూచనలు

ఇవి అంత సాదాసీదా పజిళ్ళు కావు గనుక క్రాస్‌వర్డ్ పజిళ్ళ పూరణ విషయంలో ప్రాథమిక దశలో ఉన్న పాఠకులకు ఉపయుక్తంగా ఉంటాయని భావించి ఇవ్వబడుతున్న సూచనలివి.

క్రాస్‌వర్డ్‌లలో ఇవ్వబడే ఆధారాలు సాధారణంగా రెండు రకాలు – Plain clues లేక easy clues (సాధారణ ఆధారాలు) అనేవి మొదటి రకమైతే Cryptic clues (నిగూఢ ఆధారాలు) అనేవి రెండవ రకం. సాధారణ ఆధారాలు సూటిగా, సాదా సీదాగా ఉండడం వల్ల సమాధానాలు రాబట్టడం అంత కష్టం కాకపోవచ్చు. చాలావరకు ఇవి పొట్టిగా ఉండి సమానార్థక పదాలను, లేక సంబంధిత పదాలను సమాధానాలుగా కలిగి వుంటాయి. అందుచేత వీటిలో వినోదం పాలు తక్కువ. ఇక నిగూఢ ఆధారాలు తికమక పెట్టేవి కనుక వీటికి సమాధానాలు కనుక్కోవడం అంత సులభం కాకపోవచ్చు. కానీ వీటిలో వినోదం ఎక్కువ. Anagramsను అర్థం చేసుకుని సాధించడం పజిల్ పూరణలో ఒక ముఖ్యమైన విషయం. ఏ పదంలోని అక్షరాలనైతే తారుమారు చేయగా మరొక కొత్త పదం ఏర్పడుతుందో ఆ మొదటి పదాన్ని anagram అంటారు. (ఉదాహరణకు – **నవల** – వలన) *ఈ పజిళ్ళలో ఇవి పుష్కలంగా ఉండడాన్ని పాఠకులు గమనించవచ్చు.* Anagramకు సరైన పదం నాకు తెలిసింతవరకు తెలుగులో లేదు. Anagrams మాత్రమే కాక ఆధారాలలోని పదాలకు, అక్షరాలకు, వాటి క్రమానికి రకరకాల మార్పులు చేసి అక్షర కేళి (word play) జరిపే అవకాశం ఉంటుంది ఈ నిగూఢ ఆధారాలలో.

ప్రాథమిక దశలో ఉన్నవాళ్ళకు నిగూఢ ఆధారాలు గందరగోళంగా ఉండి చిరాకు తెప్పిస్తే పజిళ్ళతో బాగా పరిచయమూ, వాటిని పూరించడంలో అనుభవమూ ఉన్నవాళ్ళకు సాధారణ ఆధారాలు చప్పగా, పసలేని విధంగా (uninteresting గా) తోస్తాయి. రెండు రకాల వాళ్లకూ మనోరంజకంగా ఉండేలా ఒక మధ్యేమార్గాన్ని అవలంబిస్తున్నాను నేను. అదేమిటంటే నిగూఢ ఆధారంలోనే ఒక భాగమైన సాధారణ ఆధారాన్ని వీలును బట్టి Italic typeలో ముద్రించే ఏర్పాటు చెయ్యడం. సాధారణ పాఠకులు కనుక్కోవలసిందల్లా ఈ Italic typeలలో ఉన్న వాటికి సమానార్థక లేక సంబంధిత పదాలు. ఇక నిగూఢత (crypticity) ఇష్టం ఉన్నవాళ్లు మొత్తం ఆధారాన్ని చదువుకోవాలి.

విజ్ఞానం కాక వినోదమే ప్రధానంగా భావించి తయారుచేయబడ్డ పజిళ్ళు ఇవి. సాధ్యమైనంత వరకు నిఘంటువు అవసరం లేకుండానే పూరించగలిగేలా ఉండాలన్నది కూడా నా అభిమతం. మరొక్క విషయం. నిగూఢ ఆధారాల విషయంలో ఎక్కువ వరకు అర్థం ప్రకారం పోకుండా ఆధారాలలోని పదాలను, అక్షరాలను జాగ్రత్తగా పరిశీలిస్తేనే సమాధానం దొరకుతుందని మరిచిపోవద్దు.

**ఇక సాగండి - పజిల్‌ను పూరించే దిశగా. ఆల్ ది బెస్ట్!**

**- డాక్టర్ ఎన్. సురేంద్ర**

# పజిలింగ్ పజిల్

నిర్వహణ: డా.. ఎస్. సురేంద్ర

185



**ఆధారాలు :**

<u>అడ్డం:</u>

1. ఆంగ్ల న్యాయం తలంత మిశ్రమంతో కలిసి రాగా ఇది సప్త *పాతాళాల్లో ఒకటి* (4)
4. వెనుకకు ద్రవించి ఏర్పడే *బాలమూషిక* (3)
6. మొదలు మాయమైన ఎడారుల తడబాటే *విదేశీ ద్రవ్యం!* (3)
8. కొంచెం తనవే తన ముద్దుల భార్యకిచ్చే దాంట్లోంచి నెల *భత్యం!*(4)
11. ఇలా అనడం (లేక మనడం) చావడమేనా?! (2)
12. అట్నుంచి సంచరిస్తూ కనిపించే వాసన మృగం కోసం మధ్యన వెతకాలి! (3)
14. శత్రువులు (3)
16. తిట్టు వంటిదే (3)
18. వెనుకకు దిగ వస్తే అది *రూమే!* (2)
20. చిలుక జైలు! (3)
22. వాళ్ళు అంటు కలిసి వచ్చే అరెస్టు *పత్రం!* (3)
24. అచ్చు కాని దానిలో అటు దిటుగా ఉన్న పువ్వు *ఇంద్ర ధనుస్సు!* (2,2)
26. కృత్రిమ *స్త్రీ కేశ సౌందర్య సాధనాలు* చెల్లాచెదరై రావసలు!(4)
28. పొదవాటి సగభాగమే ఉద్యానవనం (2)
29. *పోలిసీ మేటర్‌గా* నా పాగాల విధానం మార్చుకు లోనైంది! (3,4)
30. ఆమ్రేడిస్తే మెరుపును సూచించే ఇది వెనిగరులో ఉంటుందేమో! (2)
31. స్త్రీలు తొడుక్కునేదీ నేల మీద పారేదీ కలిసి ఏర్పడ్డ *ఊరు!* (2,2)
32. జనావాసం కల *నందిగ్రామ్‌లో* ఇమిడి ఉన్న *కూర్పు!* (4)
34. తోక తెగిన *ముంగిస* (3)
36. ఎటు నుండి చూసినా మారని *తండ్రీ!* (3)
39. బలుపుగా భ్రమింపజేసేది (మెదడుకు వస్తే మరీ ప్రమాదం) (2)
41. కవేది మార్చి రాస్తే దాని మీదే ఉపన్యసించవచ్చు! (3)
42. వణక్కులా వినిపించే పరిహాసం (3)
44. *విన్నపం* అట్నుంచి ప్రారంభ రహితంగా వినమను! (3)
46. *త్యజించు వృక్షం!* (2)
47. శాస్త్రీయ నృత్యానికి సరిపోయే *సంగీతం* (4)
48. ఎట్నుంచి చూసినా పుష్కలమే (3)
49. ఇతర హాస్యాలలోని రకం (3)
50. వాడు పని సగాలు మార్చగా *వీడు పని చేస్తాడు!* (2,2)

<u>నిలువు:</u>

1. రెండుసార్లు హతమార్చగా వచ్చే ఉత్సుకత లేక *ఉబలాటం!* (2,2)
2. భారీ వాహనం (2)
3. ఒక దీవి (పెద్ద ఇల్లు దీనంత ఉంటుందా?) (2)
4. పైకి జరిగి చూస్తే పార్వతి ప్రత్యక్షం! (3)
5. కరిగిన సగం *ఏనుగు!* (2)
6. డాబాలు బావుండని ఫలితం కత్తియుద్ధంలో రక్షణ నిస్తుంది! (2)
7. మనోహరం (3)
8. 17 నిలువు వంటిదే, దెబ్బ (2)
9. కొనగనే లోపల దాచుకున్న *ఆభరణం!* (2)
10. సగం వార్ధక్యంతో స్త్రీలు (వీళ్లు నేర్వలేని విద్య లేదన్నారు!) (4)
13. సాంచిలో ఉన్నటువంటిది (2)
15. *బుక్ రిలీజ్.* పుష్కర వీణ కాస్త నడుమ పొట్టిదై సర్దుకోవాలి! (7)
17. 8 నిలువు వంటిదే, దెబ్బ (2)
19. *బధిరుడు* చెడులో పైకొచ్చిన వాటివి పెట్టి రాయాలి! (3,2)
21. గులక చుట్టూ దారం పోగుల కొసలతో ఇది *సవర్ణ స్వప్నం!* (3,2)
22. భీమునితో ధర్మజుని సంబోధన కావచ్చు (2,3)
23. యజమాని తల పక్కన అడ్డదిడ్డంగా నిలువక ఏర్పరిచే *తెరలు!* (5)
25. ఆనవాయితి (3)
27. అడ్డదిడ్డంగా రాలగ వచ్చునట్టి (3)
31. తుఫాను లాంటి దానికోసం అల్లకల్లోలమై నలిగావా? (ఇది పాలగుమ్మి పద్మరాజుగారి కలం ఫలితం!) (2,2)
33. పుత్రుడు (4)
34. సరిత్తు అనునది సగమే! (2)
35. గ్రామాలలో కుగ్రామంలాగ కవులలో ఇతడు! (3)
37. ఈ నగరి కలకత్తా పురి అని పాట (3)
38. నా పక్కన *తండ్రి* కాగలడు! (2)
40. జన్మించు ఈ మచ్చ ఉంటుంది! (2)
41. వడి (2)
42. అవిరళంగా కొంత ఇవి కానివి! (2)
43. *రంధ్రం* కోసం కంచమంత చివరలు! (2)
45. విపత్కరంగా మొదట్లో ఇంద్రాయుధం ఎదురొచ్చింది! (2)
46. మానవా! తలా తోకా మాకు చెందినవా?! (2)

| | |
|---|---|
| **185** | పోటీ కూపన్ |
| 1-9-286/2/P, విద్యానగర్, హైదరాబాద్ - 500 044 | మీ పూర్తి చిరునామా వెనుక ప్రక్క వ్రాయండి |

| | |
|---|---|
| **185** | పోటీ కూపన్ |
| వసుంధర, 63 సాకేత్, ఫేజ్-1, హైదరాబాద్ - 500 062 | మీ పూర్తి చిరునామా వెనుక ప్రక్క వ్రాయండి |


| | |
|---|---|
| **185** | పోటీ కూపన్ |
| 1-9-286/2/P, విద్యానగర్, హైదరాబాద్ - 500 044 | మీ పూర్తి చిరునామా వెనుక ప్రక్క వ్రాయండి |

| | |
|---|---|
| **185** | పోటీ కూపన్ |
| 1-9-286/2/P, విద్యానగర్, హైదరాబాద్ - 500 044 | మీ పూర్తి చిరునామా వెనుక ప్రక్క వ్రాయండి |

| | |
|---|---|
| **185** | పోటీ కూపన్ |
| 1-9-286/2/P, విద్యానగర్, హైదరాబాద్ - 500 044 | మీ పూర్తి చిరునామా వెనుక ప్రక్క వ్రాయండి |

| | |
|---|---|
| **185** | పోటీ కూపన్ |
| 1-9-286/2/P, విద్యానగర్, హైదరాబాద్ - 500 044 | మీ పూర్తి చిరునామా వెనుక ప్రక్క వ్రాయండి |


పజిలింగ్ పజిల్ - 185 బహుమతి : రెండు వందల రూపాయలు విలువగల మంచి పుస్తకాలు : ముగింపు తేది : 10-05-2008



# నాలుగు దినాలు

“ఏటి బాబు! సొతంత్రం వొచ్చిందన్నారు. కామోసనుకున్నాం. గాందీ నెహ్రూ బాబుల పరిపాలనన్నారు. సీరామచందురుడే తిరిగి బూమ్మీద అవుతరించినట్టు రామరాజ్జెం తెచ్చీస్తారనుకుండిపోనాం. ఇంతలో గాందీ బాబుని గుండేసి కాల్చీసినారు. తెల్లోడే గాందీబాబుని ఏటి సెయ్యనేక జైల్లో పెట్టి యెంటనే ఒగ్గీసీవోడు. ఆడికి సేతకాని పని మనోల్లే నిముసంలో చేసీసినారు. ఆపైన నెహ్రూ బాబే పొట్టి సీరాములు బాబుని పొట్టనెట్టుకొన్నాడు. తెలుగు దేసం వొచ్చీసింది. ఒరేయి తెలుగు అప్పలకొండా నువ్వే ఇంక రాజువిరా అన్నారు. నే నమ్మలా! కాని సిన్న ఆశ పడ్డాను. మునిసిపాలిటీలో సీపురుచ్చుకొని వీధులూడ్సే సీపరుద్యోగంలో నాకేటి పదవులిచ్చేత్తారు! ఇవ్వనేదు సరే! తెలుగు దేశం పార్టీ పవర్‌నోకి వచ్చింది. అప్పుడు ‘ఓరి! అప్పలకొండా నీకు యాబై పైన మరో అయిదొచ్చీసినాయిరా! ఇంక రిటేరు అయిపోరా’ అన్నారు. మూడేళ్ళు ముందే అయిపోనాను. సొతంత్రం వొచ్చినా తెలుగు రాస్టం వొచ్చీసినా, మొత్తం దేశమే వొచ్చీసినా ఏటి బాబు! పేదోడి బతుకులో మార్పేటుంటాది.”

ఈ ఊసులాడ్తున్న అప్పలకొండ నాకు సొయాన సిన నాయన. మా నాయనకి సొయాన తమ్ముడు. నాను పుట్టిన మూడేళ్లకే మా నాయన ఏరాడ కొండ కాడ ఓడల్దారి దాట్తూ నావతో పాటు మునకేసీసాడు. మా సిన నాయనే నాకు అయ్యా అన్నా! నాకంటే పదమూడో, పద్నాలుగో ఏళ్లు పెద్ద. మా యమ్మ కంటే ఏడెనిమిదేళ్లు సిన్న. మా యమ్మ దురగమ్మ గారింటోను మరో బామ్మర్లింటోను పాచిపని చేసేది. ఆదిబాబు కొట్లో పప్పులు ఉప్పులూ బాగు సేసేది. నన్నూ మా సిన్నాయన్ని తనే సాకేది. ఉప్పుడో రేపో సొతంత్రం వచ్చుద్దన్నగా మా సిన్నాయన మా సిన్నమ్మని మనువాడి యేరే ఎల్లిపోనాడు. నా కప్పుడు ఏడో ఎనిమిదో వొయిస్సు. మా సిన్నాయన పాటలు బాగా పాడేటోడు.

నాకో పాట గుర్తుంది. “ఏరాడ కొండ మీద సానున్నది. ఏగాణి డబ్బులకి రానన్నది” అంటూ పాడేవోడు. అదిగో ఆ పాట నాను పాడ్తుంటేనే “గుంటడ్ని సెడ గొట్టకు” అంది మాయమ్మ మా అప్పల కొండ సిన్నాయన్తో.

అదిగో ఆ మాటకి మా సిన్నాయన సిఁవాచలం కొండ మీద నాగుపాఁవు లాగా బుస్సుమని కస్సుమని, సిన్న ముఖంతో వేరింటి కెల్లిపోనాడు. కాని ఇప్పటికే నానంటే ప్రేమే. అందుకే అప్పుడప్పుడు ప్రేమగా ఊసులాడటానికి వత్తాడు. ఏటేటో గుర్తు చేస్తాడు.

ఈ దినం మీరు నా మాటలాలకిత్తూరనో మరేటో గాని నా సిన్నతనమంతా కల్ల ముందు సినేమా నాగా ఆడ్తా ఉంది.

❖ ❖ ❖

ఆ మర్నాడు సొతంతరం వొచ్చే దినం. సొతంతరం అంటే నాకేటి ఎరుక! ఏటీ నేదు. సుబ్బరంగా ముసుగుదన్ని, సూరీడు కంట్నో పొడవకుండా తొంగుడుండి పోనాను. మా యమ్మ గొణుగుడు నా సెవుల పడతానే ఉంది.

“ఓరి సిఁవాసెలం. ఇంకా తొంగుడుండి పోనావేట్రా! నెగు! నెగు! నెగరా అయ్య! ఆదిబాబు కొట్టు కట్టు కొత్తానని ఆ బాబుకి సెప్పాన్రా... ఏటి నెగుస్తావా, సెంబుడు నీల్లు దిమ్మరించీసీదా!”

అమ్మ వోర్నింగిచ్చీసింది. ముసుగు కొద్దిగా తొలగించి సూద్దును కదా, వాల్టర్ టేసన్నోకి కలకత్తా మెయిల్ దూసుకొచ్చీసీటట్టు, సూరు కింద దూరి నోపలికి సెంబుతో వస్తా ఉంది. టక్కున నేచిపోయి, మా యమ్మని తప్పించుకొని బయట పడి, గోలంనోని నీల్లతో ముకం సేసేసి నోపలికి వొచ్చి అమ్మ ఇచ్చిన కాపీ బిల్ల కాపీ ఓ గుక్కలో తాగేసి గూట్నోంచి పైనా తీసి జుట్టుకి నీల్లు రాసి క్రాపు ఎగదువ్వి రెడీ అయిపోనాను.

ముందుగా నేను మా యమ్మ దురగమ్మ గోరింటి కెల్లినాఁవు. అమ్మ తప్పేలాలు ముందేసుకొని కూకుంది. మా ఇంట్నో అన్నీ సిల్వర్ తప్పేలాలే! ఇయ్యింట్నో ఇత్తడి తప్పేలాలు, ఎండి కంచాలు, పింగాణీ బొచ్చెలు – ఎన్నోటో! నేను ఎగిరెగిరి బోరింగ్ కొట్టి నీల్లందిస్తా ఉంటే అమ్మ తప్పేలాలు తోమేసింది. అమ్మ సీపురట్టుకొని గదులూడ్సీడానికి రెడీ అయిపోతుంటే –

“ఒసే నూకాలూ! రేపు పెద్ద పండుక్కదే! ఇయ్యాల బూజులు దులిపి ఇల్లు కడిగి ముగ్గు లెట్టే!” అంది దురగమ్మ గోరు.

అమ్మ బూజుల కర్రందుకొని బూజులు దులుపుతుంటే నాను సీపు రట్టుకొని కింద ఊడుతున్నాను. నాకు సీపురట్టుకోనంలో

కవన శర్మ



సులువలు మా సిన్నాయన సెప్పాడు. ఆ టయాంలో దురగమ్మ గోరన్నారు గందా!

“ఏటే నూకాలు! నువ్వేమో సినదానివి. మీలో నేమో మారు మనువులున్నాయి! నువ్వు మరో మనువెల్లరాదా” అని.

“నా మారుటి మగడు, నా బొట్టెడిని కొడుకునాగా సూసుకోగలడా! వొయిస్సుదేఁ వుందిలే తల్లీ! కల్లు మూసుకొంటే గడిసి పోద్ది” అంది.

మా యమ్మకి నేనంటే పేనం!

నాను ఊడిసిన గదుల్ని అమ్మని కడగ మంది దురగమ్మగారు. అమ్మ మాటాడ కుండా కడతగతా ఉంటే –

“ఏటే నూకాలు! రైకేసుకోరాదుటే! వొయి స్సులో ఉన్నదానివి” అంది దురగమ్మగోరు.

వంగుని కడుగుతున్న అమ్మ లేసి నిలబడి –

“అమ్మా! మీరు కంపెనీ బాడీలేసు కోరేం?” అని అడిగింది.

“సీ! నేనేం సినిమాదాన్నిటే” అంది ఆవిడ.

“అమ్మా! నాకు పెల్లయే సరికి పనేను లేవు సరిగా. పెల్లయిన మర్నాడే మా అత్తమ్మ ‘మనం సాన్లం కామే కోడలా! రైకలేసుకొని సోకులు సేసుకోడానికి. పనీపాటలకెల్లే వోల్లం. కూసంత మగనాలి నాగుండు’ అంటూ మా అత్తమ్మ రైక తీయించింది” అంది అమ్మ.

దురగమ్మగోరాదినం ఎందుకు ముకం అదోలా పెట్టిందో ఈ దినం నాకు తెలుసు.

ఆవిడ మర్నాడు పండుగంటూ సానా సాకిరీ సేయించింది ఆ దినం, మా అమ్మ చేత. బామ్మర్ల ఇంటోను అంతే. అమ్మకి రెక్కలు గుంజీసినాయి.

అప్పుడు మా యమ్మ నన్ను ఆదిబాబు కిరాణా కొట్టు కట్టుకు పోయింది. ఆదిబాబు సాపుకి రంగురంగుల కాయితాల జండాలు దారానికంటించినయి సాపు సుట్టూ పనోడి చేత కట్టిత్తా ఉండాడు.

“కుర్రాడు మరీ పీలగా ఉన్నాడే! పనేటి సేత్తాడు” అన్నాడాదిబాబు నన్ను సూడగానే.

“పీలగ ఉన్నోల్లే సెలాకీగా పనిసేత్తారు. దిబ్బగున్నోల్లు పనేటిసేత్తారు” అంది మా అమ్మ.

ఆదిబాబు బస్తానాగా దిబ్బగుంటాడు. పనేటి సెయ్యడు గామోసు. అది ననట్టు,

“ఉప్పుడే సెప్పేత్తున్నాను. నానీ గుంటడికి రోజుకి బేడబ్బులిత్తాను. నెల జీతం నేదు” అనేసినాడు.

నాకు నోరూరి పోనాది.

“అమ్మా నేను జీల్లు పిప్పలమెంట్లూ రోజూ కొనుక్కుతింటానే” అన్నాను ఆసగా.

అమ్మ అది యినివించుకోక, “డబ్బులొద్దు. రోజూ కూలికి నూకలిచ్చి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# మసక వెన్నెల

"సంధి ప్రేలాపనలనేవి అనారోగ్యం ముంచుకొచ్చిన వ్యక్తికి మరణం ముందరా, ఎంతటి నిగ్రహమున్న వ్యక్తికైనా సరే తాగిన తర్వాతా సాధారణంగా వస్తాయి. చావు ముందరి సంభాషణల్లో జీవితాంతమూ దాచుకొన్న రహస్యాలు బయటకొస్తే, తాగిన తర్వాత తత్వాల సంబంధమైన ఆలోచనలు హద్దులు మీరిన మాటల రూపం దాలుస్తాయి. యివి తన గురించి కావొచ్చు, తన చుట్టూ ఉన్న సమాజం గురించి కావొచ్చు. అవి ఆశుకవిత్వాలూ కావొచ్చు, కఠిన వాస్తవాలూ కావొచ్చు. అందుకని తాగిన వాళ్ళ మాటల్ని శ్రద్ధగా ఆలకిస్తే లోకం తీరు తెలుస్తుంది!" అన్నాడు మురళీకృష్ణ ముద్ద మాటలతో.

వేసవి వెన్నెలలో మల్లెపొద దగ్గర కుర్చీలు వేసుకొని కూర్చున్న వాళ్ళ ముగ్గురు లోనూ మురళీకృష్ణ శనివారం సాయంత్రపు విస్కీ బాబు. సాయికృష్ణ రమ్ బాబు, బాలకృష్ణ ఉత్తి సోడా బాబు, నీరు బాబు. తాగితందనాలాడే వాళ్ళు ఏ ఆనంద రసాను భూతిని, ఏ తాదాత్మ్యాన్ని పొందుతారో తెలియదుకాని, చూసే వాళ్ళకి మట్టుకు ఒక్కోసారి ముచ్చటగానూ,మితిమీరిన సందర్భాల్లో కాస్త వెగటుగానూ ఉంటుంది. అయితే ఈ డోసు బాబులిద్దరూ శనివారం సాయంత్రాలు మాత్రమే పరిమితానికీ, అపరిమితానికీ మధ్యగా మరో గీత గీసు కొని, దాన్ని హద్దుగా మధుపానం చేసే బాపతు కాబట్టి, బాలక్రిష్ణ వారి మాటల్ని శ్రద్ధగా ఆలకిస్తూ ప్రశ్నలు సంధిస్తూంటాడు. వేయించిన వేరుశనగ పప్పులు వాళ్ళకంటే యితనే ఎక్కువగా లాగించేస్తుంటాడు.

"మల్లెల వాసనల మత్తుని మీ మందు వాసనలు ఎగరకొట్టడంతో నా మెదడంతా వెలుగుతో నిండిపోయింది. వెన్నెల కాంతుల్లో మీ మాటలు చీకటి కిరణాల్లా దూసుకుపోతున్నాయి. చెప్పండి, విని అజ్ఞానంలోకి కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉన్నాను!" అన్నాడు బాలక్రిష్ణ.

"మత్తుమాటలు మావి కావు, నీవి! లేకపోతే ఈ చీకటి కిరణాలేమిటి?" అన్నాడు మురళీకృష్ణ.

"అంతా సాపేక్షం. దుర్మార్గంలోంచి సన్మార్గం వెలుగు. సన్మార్గంలోంచి దుర్మార్గం చీకటి. వెల్తుర్ని ప్రసరించే నక్షత్ర మండలాల లాగే, వెల్తుర్ని మింగే కృష్ణ నక్షత్రాలున్నాయి. అవి ప్రసరించేవి కృష్ణ కిరణాలే కదా? మీరు చెప్పే మాటలన్నీ మడత పేచీలే! ఉన్న మాటల్ని తిరగరాసి చెప్పే రకం!"

"ఎలాగైనా నీ బుర్ర గట్టిదే! నా మనసు లోని మాటని ఖచ్చితంగా చెప్పేశావు! పంచతంత్రాన్ని తిరగరాద్దామనుకొంటు న్నాను" అన్నాడు మురళీకృష్ణ కళ్ళు మూసు కొని.

"వేల సంవత్సరాలు గడిచినా పంచ తంత్రం కథల్లోని నీతి నిలబడే ఉంటుంది. దాన్ని మార్చడం ఎవరి తరమూ కాదు!" అన్నాడు బాలక్రిష్ణ.

"నిలవ నీరూ, చలామణి లేని సొమ్మూ, పుస్తకాలకే పరిమితమై ఆచరణలో లేని నీతి నియమాలూ ఎందుకూ పనికిరావు. అందు కని కాలాన్ని బట్టి నీతి శాస్త్రం మారాలి, మారుతోంది కూడాను. పాత కథల్ని తిరగ రాయవలసిన అవసరం ఎంతైనా ఉంది."

"వాణ్ణిలా బాధించే బదులు మచ్చుకో కథ చెబ్తే నీతిసారం వాడే గ్రహించేస్తాడు!" అన్నాడు సాయికృష్ణ తన గ్లాసునోసారి ఎత్తి చూసుకొంటూ. రెండోసారి నింపుకొన్న గ్లాసు ముప్పావు భాగం నిండే ఉంది.

మురళీకృష్ణ ఓ గుక్కెడు మందు తాగి, గొంతు సవరించుకొని చెప్పసాగాడు.

"సరే, చెప్తా వినండి –

'పదుగురాడు మాట సాటియై ధర జెల్లును' అని ఓ సుప్రసిద్ధ శతకకారుడన్న సంగతి మీకు తెలిసిందే కదా?... అదుగో... ఎవరిని ప్రశ్నించవద్దు. సాక్షులు చెప్పిన సాక్ష్యం ప్రకారమే న్యాయాధికారి తీర్పు నివ్వవలసి వస్తుంది. చెవిలో యిల్లు కట్టు కొని పోరి –దీన్నే హిందీలో కాన్ కచ్చా చెయ్యడం అంటార్లే – మనిషి ఆలోచనల్ని ప్రభావితం చేసే ప్రక్రియ కూడా యిలాం టిదే అనడంలో ఏ మాత్రం సందేహం అక్కర్లేదు. పంచతంత్రంలో ఓ వెర్రిబాగుల వాణ్ణి మోసం చేసి, ఆవుని మేకగా నమ్మించి ఎత్తుకుపోయిన నలుగురు ధూర్తుల కథ ఈ కోవకి చెందిందే కదా? ఆ కథ మరోలా చెప్తాను.

"తెలివిబాగుల తిక్కశంకరం అనే పెద్ద మనిషి ఆదివారం సంతలో ఓ ఆవుని కొను క్కొని యింటికి తోలుకుపోతున్నాడు. నలు గురు ధూర్తులకా ఆవుని కాజేయాలని బుద్ధి పుట్టి, తక్షణంలో పంచతంత్రం కథని అమలు పెట్టదలచుకొన్నారు. అయితే మార్పుకోసమూ, మరింత శక్తివంతంగా ఉండడం కోసమూ 'మేషాన్ని' గాడిద చేసి ప్రయత్నించారు.

మొదటివాడు శంకరాన్ని సమీపించి, కూడా అడుగులు వేస్తూ, 'శంకరంగారూ,

ఎలక్ట్రాన్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



రసజ్ఞమనోజ్ఞులకు ఉగాది + శ్రీరామనవమి శుభాకాంక్షలు!!!

ప్రత్యేక రచన

## నవ్యకళావైతాళికుడు

# నందలాల్ బోస్



" జెత్రె థాకే సబర్ అథామ్ దివర్ పోతే దీన్
శ్రేకేనేఙ దరశ్ తోమర్ రజే
సబర్ పిఛే, సబర్ నీఛే
సబర్ దర్ మజే!........"

— రవీంద్రుని వంగ - గీతాంజలి





'వీణా వాదిని' – (వాష్ ఫూల్ చిత్రం)

*"ప్రభూ! నీ చరణ పీఠిక ఇదే!*
*అభాగ్యులు, ఆర్తులు, చరిత్రహీనులు గతించారే!*
*నీకు ఆదరాంజలి అర్పిద్దామని వినమ్రుడనై వొంగినా –*
*నీ నిగూఢ అంతరాళాన్ని చేరలేకపోయాను!*
*అక్కడే నిర్భాగ్యులు, పీడితులున్నారే!*
*ఆత్మీయతనే వస్త్రంగా ధరించినా –*
*ఆ అభాగ్యులు, దరిద్రులు గతించిన చోట*
*నా అభిమానం చేరలేకపోయింది!*
*నాకు ఆప్తులైన వారెవ్వరూ లేనిచోటికి*
*నా హృదయం ఎప్పటికీ చేరలేదేమో!"* –



కళాకారులు, శిల్పులు, సృజనాత్మకమైన భావపరంపరలకు ఒక నిర్దిష్టమైన రూపకల్పన చేస్తారు. ప్రకృతి సృష్టించిన సౌందర్యం, ఆహ్లాదం, విచిత్ర వర్ణ సమ్మేళనం విడతీయరానివి. ఈ స్పందనే తరతరాలుగా కవులకు, కళాకారులకు ఆవేదన, ఆవేశం కలిగించి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



'నౌకా విహారం'

# సీక్వెల్ కథలు



# రాణిగారి కథలు

## సలీం

పనిమనిషిని పెట్టుకోమని ఎంతగా చెప్పినా రాణి విన్లేదు.

"ఎందుకండి పనిమనిషి? మనిద్దరమేగా. అంట్లు తోమడం, బట్టలుతకడం పెద్ద కష్ట మేమీ కాదు. చక్కటి వ్యాయామం కూడా" అంది.

ఎక్సర్‌సైజ్ అనొచ్చుగా. అనదు. తెలుగు ఎం.ఏ కదా...

మరికొద్దిగా వత్తిడి చేశాక అసలు నిజం చెప్పింది. "ఈ పని మనుషులు అంట్లు తోమితే శుభ్రంగా తోమరండి. వాటిని మరలా నెను తోముకోవాలి. ప్రస్తుతానికి ఇలా కానీండి. నాకవసరమనిపిస్తే తప్ప కుండా పెట్టుకుంటాను"

ఎటొచ్చీ చెత్త పడేయడానికి మాత్రం పోశమ్మని కుదుర్చుకుంది. మా కాంప్లెక్స్‌లోని పది పన్నెండు ఫ్లాట్లనుంచి రెండ్రోజుల కొకసారి చెత్తను తీసుకెళ్ళి ఫర్లాంగు దూరం లో ఉన్న చెత్త కుండీలో పడేసి వస్తుంది. అందుగ్గాను నెలకు వంద రూపాయలు వసూలు చేస్తుంది. దాంతోపాటు నాలు గైదిళ్ళలో అంట్లు తోమి బట్టలుతికే పని కూడా చేస్తుంది. ఆమె కదే జీవనాధారం.

ఎప్పుడూ శుచీ, శుభ్రం అంటూ తాపత్రయపడే రాణిని చూస్తే పోశమ్మకు బెదురు. చెత్త తీస్కెళ్ళటానికి వచ్చినపుడు ఆమడ దూరంలో నిలబడి... రాణి చెత్తని గడప బైట పెట్టి తలుపేసుకున్నాక... ముందుకెళ్ళి చెత్త తీస్కుంటుంది.

"బామ్మల ఇండ్లల్ల మస్తు పన్జేసిన. కాని నీ అసుంటి అమ్మని సూళ్ళేదంటే నమ్ము" అందో రోజు.

"ఏం అలా అన్నావు?"

"పెద్ద సద్దులు సద్దినోల్లు ఎక్కడి వస్తువు లక్కడ వద్లేసి సుబ్రం గిబ్రం జరకూడా పట్టించుకోరమ్మా. నువ్వు బాగా సద్దినదానివే గాని జరంత సుబ్రం ఎక్కువే"

"చదువుకూ, శుభ్రతకూ సంబంధం లేదు. నేను పెరిగిన వాతావరణం అటువం టిది. మా అమ్మకు ప్రతిదీ శుభ్రంగా ఉండాలి. మడి లేకుండా వంట చేయదు. నేను మడి పాటించను కానీ శుచీ శుభ్రత విషయంలో రాజీ పడను" అంది రాణి.

కిటికి రెక్కమీద చిన్న దుమ్ముకణం కన్పిం చినా తుడవకపోతే మనశ్శాంతిగా ఉండ లేదు.

"ఇంత పెద్ద చదువు చదివి ఉద్యోగం చేయకుండా యింట్లో ఉంటే ఎలా పొద్దు పోతుంది?" అని పక్క ఫ్లాట్లలోని వాళ్ళెవరో అడిగారట.

"నేను ఉద్యోగం చేయటం లేదని ఎవరు చెప్పారు?" అందిట రాణి.

"అవునా? ఉద్యోగం చేస్తున్నావా? మాకు తెలీదే. మరి ఆఫీసుకెళ్ళటం మేమెప్పుడూ చూళ్ళేదే?"

"నా ఆఫీసు మా యిల్లే. నా ఉద్యోగం ఈ ఇంటినీ మావారిని బాగా చూసుకోవ టమే. ఎంత బిజీ తెలుసా నేను? క్షణం తీరిక ఉండదు. ఇలా ఉబుసుపోక పోసుకోలు కబుర్లు చెప్పుకునే తీరిక కూడా దొరకదంటే నమ్మండి" అంటూ చురక అంటించిందట రాణి.

రాణి ఉద్యోగం చేస్తానంటే నాకు అభ్యంతరముండదు. ఒకవేళ రాణి ఉద్యోగం చేయాలనుకుంటే నేను అభ్యంతర పెట్టినా ఆగదు. అంత బలమైన వ్యక్తిత్వం తనది.

ఆ రోజు ఆదివారం. ఉదయం తొమ్మిది గంటలు... మూడు నాలుగు న్యూస్ పేపర్లు ముందరేసుకుని చదువుతున్నా. ఆదివారం అనుబంధాల పేరిట దిన పత్రికలు చేస్తున్న సాహితీసేవకు నా వంతు సహకారంగా ఆదివారం నాడు ఆంధ్రజ్యోతి, వార్త, ఈనాడు, ఆంధ్రభూమి, ఆంధ్ర ప్రభ, విశా లాంధ్ర ఇత్యాది పేపర్లన్నీ కొని చదువుతా.

కాలింగ్ బెల్ మోగింది. పోశమ్మ.... ఎప్పటికి మల్లే దూరంగా వెళ్ళి నిలబడింది.

పూజ గదిలో ఉన్న రాణి బైటికొచ్చి చెత్తనింపిన రెండు ప్లాస్టిక్ బ్యాగుల్ని గడప అవతల పెట్టి, తలుపు మూయబోతూ తనని చూసి రెండడుగులు వెనక్కి వేసిన పోశమ్మ వైపు చూసి ఆగిపోయింది.

"పోశమ్మా... ఏమిటి కుంటుతున్నావు?" అంది.

## మనసుకు లేదు మడి

“కుక్క కర్సిందమ్మా”

“కుక్కనా? ఎక్కడ?”

“ఔ… నాలుగు ఫ్లాట్లల్ల సెత్త తీస్కెల్లి సెత్త కుండిల పడేసి ఎనక్కి తిర్గిన. సూస్కొలా.. కుక్క కాల్తొక్కిన. గంతె. కసిక్కిన పిక్కను పట్కొని పీకేసిందమ్మా”

“ఎప్పుడు?”“గిప్పుడే. పది నిముసాలు కాలా”

“అయ్యో. మరేం చేశావు? మందేమైనా రాశావా?”

“ఏం సేయాలో తెల్వక పరేషాన్‌గున్న”

“కుక్క కరిస్తే గాయాన్ని అలా వదిలేయ కూడదు. ఇలా రా”

పోశమ్మ గడపదాకా వచ్చి ఆగిపోయింది.

“లోపలికి రా”

“పర్నేదమ్మా. గిక్కడే నిలబడ్తా”

“రమ్మంటున్నానుగా” పోశమ్మ చేయి పట్టుకుని లోపలికి లాగింది రాణి.

బిత్తరపోయి హాలు మధ్యలో నిలబడి పోయింది పోశమ్మ.

రాణి గదిలోపలికెళ్ళి డెట్టాల్, దూది, బ్యాండేజ్ పట్టుకొచ్చింది.

“కూచో పోశమ్మా” అనగానే మంత్రించిన దానిలా కూచుంది పోశమ్మ.

“ఏ కాలు?”

“కుడి కాలి పిక్క”

“ఏదీ చూపించు”

“వద్దులేమ్మా”

“పర్లేదు. చూపించు” రాణి కూడా ఆమె ఎదురుగా కింద కూచుంది.

పోశమ్మ కుడి కాలిమీద చీరని కొద్దిగా పైకి జరిపి చూపించింది.

“అయ్యో. రక్తం కారుతోంది” రాణి ఆమె కుడి కాలిని లాగి తన తొడమీద పెట్టుకుంది.

“అమ్మో… నా కాలు…” భయంతో గొణిగింది పోశమ్మ.

“ఏమైంది? నొప్పిగా ఉందా?”

“కాదమ్మా. మీ అసుంటోల్లు నా కాలు ముట్టుకున్నారు”

“ముట్టుకోకుండా కట్టెలా కడ్తానే” అంది నవ్వుతూ రాణి.

“మేము మాలోల్లం. మీరు ముట్టుకో కూడదు” కాలిని వెనక్కి లాక్కునే ప్రయత్నం చేస్తూ అంది పోశమ్మ.

“చాలా బావుందే. నేను నిన్ను ముట్టుకో కూడదన్మాట. నేనేమన్నా అంటరానిదాన్నా?”

“మేం అంటరానోల్లం”

“చెడ్డవాళ్ళెవరైతే ఉంటారో వాళ్ళే

(మిగతా భాగం పత్రికలో చదవండి)



 RACHANA ENTINTI PATRIKA (MONTHLY) : APRIL, 2008. RNI NO. APTEL/2001/4453 : **Postal Regn. No. H/SE-745/2006-2008**

